ప్రజాశక్తి

ఆదివారం 29 డిసెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అమ్మభాష పరిరక్షణే లక్ష్యం

● వైభవంగా 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభ
● యువ కవులతో సమ్మేళనాలు ● 1200 మంది ప్రతినిధులు హాజరు

మహాసభలో మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

తెలుగు దనాన్ని, అమ్మభాషలో ఉన్న కమ్మదనాన్ని పరిరక్షించే లక్ష్యంతో ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభ వైభవోపేతంగా విజయవాడలోని కాకరపర్తి భావాన్నారాయణ కళాశాల (కెబిఎన్) శనివారం ప్రారంభమైంది. వివిధ సదస్సుల నిర్వహణ కోసం మొత్తం మూడు సమాంతర వేదికలను ఏర్పాటుచేశారు. మహాసభలు జరిగే ప్రాంగణానికి పొట్టి శ్రీరాములు సభాప్రాంగణంగా నామకరణం చేశారు. మొదటి వేదికను రామోజీరావు పేరు పెట్టారు. ఈ వేదికపై ప్రముఖంగా ప్రారంభసభ, తెలుగు వెలుగుల సభ, శాస్త్ర సాంకేతిక సదస్సు, ప్రముఖ పత్రికా సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొనే పత్రికలు ప్రచురణలు ప్రసార రంగాల సదస్సు, మహిళా సదస్సు, సాంస్కృతిక రంగసదస్సు, రాజకీయ ప్రతినిధుల సదస్సు, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు, సమాపన సభలు జరిగాయి. రెండవ, మూడవ వేదికలలో శతజయంతులు జరగనున్న కవులు, ప్రముఖ కవుల పేర్లతో వివిధ వేదికలు ఏర్పాటు చేశారు. ఈ మహాసభలో యువ రచయితలకు పెద్దపీట వేశారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై దాదాపు 175 మంది యువ కవులతో ప్రత్యేకంగా యువకలాల సమ్మేళనాలు ఏర్పాటు చేశారు. సామాజిక అంశాలపై కవులు తమ గళం విప్పారు. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుండి 300 మంది విద్యార్థులు ప్రతినిధులు హాజరయ్యారు. వారికి సాహిత్య అంశాలపై నిష్ణాతులైన 40 మంది సీనియర్ సాహితీవేత్తలు శిక్షణ ఇచ్చారు. మహాసభకు 1200 మంది ప్రతినిధులు, 300 మంది విద్యార్థులు, 100 మంది పైగా అతిథులు హాజరయ్యారు. దాదాపు 800 మంది ప్రతినిధులు వివిధ వేదికలపై తమ అభిప్రాయాలను వెల్లడించడానికి అవకాశం కల్పించారు. రేపటితరం కోసం ఇప్పటి మనం వివిధ రంగాలలో ఎలాంటి మార్పులు కోరుతున్నామన్నది ఈ మహాసభలో ముఖ్యంగా చర్చించారు. తెలుగు భాష, సాహిత్యాల్ని ఆధునీకరించే లక్ష్యంగా చాలా ఉత్సాహపూర్తి వాతావరణంలో చర్చలు జరిగాయి.. ఈసందర్భంగా 'మార్పు' పేరుతో 500 పుటల ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు.

గోరటి వెంకన్న

(పూర్తి వివరాలు 8వ పేజీలో)

వర్గీకరణపై వినతుల స్వీకరణ

● ఎస్‌సి ఉప కులాలపై ఏక సభ్య కమిషన్‌కు 337 వినతులు
● భారీగా తరలివచ్చిన ఆయా తరగతుల ప్రజలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై వినతులు సమర్పించేందుకు ఉమ్మడి కృష్ణాజిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు శనివారం మచిలీపట్నం తరలి వచ్చారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు శనివారం 337 వినతులు అందించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు స్వీకరించారు. వినతులు అందించడానికి ముందుగా పేర్లు నమోదు చేసుకుని టోకెన్లు ఇచ్చారు. వర్గీకరణపై అభ్యంతరం తెలుపుతూ కొందరు, అట్టడుగు కులాల్లోనూ అంతరాలున్నాయని వీటిని సవరించడానికి రిజర్వేషన్లలో వర్గీకరణ చేపట్టాలని కొందరు, సామాజికంగా అట్టడుగున ఉన్న బిసి సిలోని వారికి ఎస్‌సిలుగానే పరిగణించాలని మరికొందరు. కమిషన్ ముందు తమ వాదనలు వినిపించారు. జిల్లాలో తమ కులానికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని, పిల్లల చదువులు కొనసాగించడం కష్టమవుతోందని బేడ బుడగ జంగాలు ప్రతినిధులు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఒక్కో టోకెన్‌పైన ఆయా సందర్భాల్లో వినతులు ఇవ్వడానికి ఎందరు కమిషన్ వద్దకు వెళుతున్నారో పేర్లు నమోదు చేసుకున్నారు. 457 మంది మాదిగ, 451 మంది మాల, 165 మంది రెల్లి, 117 మంది బేడ బుడగ జంగాలు, బైండ్లు, మాస్టిన్, ఎస్ కాపు, ఎస్‌టి యానాది, బిసి(ఎ,సి)లు వినతులు సమర్పించారు. మొత్తం 1,190 మంది కమిషన్‌కు వినతులు అందించడానికి వెళ్లారు.

పటిష్ట బందోబస్తు

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ ఏక సభ్య కమిషన్‌కు వినతులు సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కలెక్టరేట్, జడ్పీ సెంటర్‌ల వద్ద ఆటోలు, మిని వాహనాలు బారులు తీరాయి. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జడ్పీ కన్వెన్షన్ వద్ద వివిధ హెూదాలకు చెందిన 200 మంది పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు. కమిషన్‌కు వినతులు సమర్పించడానికి ముందుగా టోకెన్లు అందించారు. ఈ టోకెన్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేశారు. మాదిగ, మాల, రెల్లి కులాలకు విడివిడిగా కౌంటర్లలో, ఇతర కులాలకు మరో కౌంటర్‌లో దరఖాస్తులను రిజిస్టర్ చేశారు. అంబేద్కర్ యూత్, మాల మహాసభ, మాల యోధుల సంక్షేమ సంఘం, జయభీమ్ యువజన సంఘం, రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, భీమరావ్ యువజన సంఘం, ఎస్‌సి, బిసి మాలల పరిరక్షణ సమాఖ్య, మాదిగల సంక్షేమ సంఘం, ఎంఆర్‌పిఎస్, చర్మకారుల వెల్ఫేర్ అసోసియేషన్, బాబూ జగ్జీవన్ రామ్, ఎపి రెల్లి కుల సంక్షేమ సంఘం, జాతీయ రెల్లి కుల సంక్షేమ సంఘం, ఆర్‌ఐఎఫ్, ఎపి రెల్లి గర్జన, బేడ బుడగ జంగాల అసోసియేషన్, బైండ్లు, మాస్టిన్, బిసిసి అసోసియేషన్‌లు తరుపున ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలి

మున్సిపల్ కార్మికుల ధర్నాల్లో నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, 12 పిఆర్‌సి కమిటీ వేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా మునిసిపల్ మస్టర్ పాయింట్స్ వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాలు చేశారు. పలుచోట్ల నిరసనలు తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, ప్రభుత్వ విధానాలు మారాలని, కార్మికుల పని భారం తగ్గించాలని కోరుతూ కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నగర వ్యాప్తంగా 70 సెంటర్లలో ఈ ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి ప్రవీణ్ మాట్లాడుతూ...గత ఏడాది జరిగిన మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఆనాటి ప్రభుత్వం కార్మికులతో కుదుర్చుకున్న ఒప్పందాలను నేటి ప్రభుత్వం అమలు చేయకుండా తీవ్ర కాలయాపన చేస్తుందని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. ఐదు లక్షల నుంచి ఏడు లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 సంవత్సరాలు నిండిన వారికి రూ. 75 వేలు, ఆపైన నిండిన వారికి ఏడాదికి రెండు వేలు చొప్పున పెంచుతామని ప్రభుత్వం అంగీకరించిందన్నారు. రూ. 15 వేల నుంచి 20 వేలకు మట్టిఖర్చులు, జీతంతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్

(మిగతా 2లో)

మస్టర్‌పాయింట్స్ వద్ద ఆందోళనలు చేస్తున్న కార్మికులు

29న గాదె సుబ్బారెడ్డికి కళా నీరాజనం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 29వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు సృజనకారుడు, నటుడు, దర్శకుడు, నాటక రచయిత, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డికి కళా నీరాజనం కార్యక్రమం జరుగుతుంది. ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో పాటలు, స్కిట్స్, నృత్యాలు, టామీ...టామీ నాటిక తదితర కళారూపాయలను కళాకారులు ప్రదర్శిస్తారు.

నేడు 'చెమట చెక్కిన వాక్యం' ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : అరవై మంది కవుల కవిత్వ పరామర్శ "చెమట చెక్కిన వాక్యం" పుస్తకావిష్కరణ ఆదివారం ఉదయం జరుగుతుంది. సాహితీస్రవంతి ఆధ్వర్యాన గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ్ భవన్ రెండో అంతస్తులో వొరప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో గుంటూరు లక్ష్మీనరసయ్య ఈ గ్రంథాన్ని ఆవిష్కరిస్తారు.

మచిలీపట్నంలో నిరసన తెలుపుతున్న మహిళలు, విద్యార్థులు

వార్త 3లో

అత్యాచారంపై ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

నితీష్ కుమార్ రెడ్డికి రూ.25 లక్షల నగదు

ఎసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని)

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడి సెంచరీ సాధించి అరుదైన రికార్డును సొంతం చేసుకున్న విశాఖపట్టణానికి చెందిన యువ క్రికెటర్ కె.నితీష్ కుమార్ రెడ్డికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) రూ.25 లక్షల నగదు ప్రోత్సాహం ప్రకటించారు. విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ నేటి యువక్రీడాకారులకు నితీష్‌కుమార్ రెడ్డి స్ఫూర్తిదాయకమన్నారు. స్టార్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాటపట్టిన సమయంలో 8వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి తన సూపర్ బ్యాటింగ్‌తో సెంచరీ సాధించటం గర్వకారణమన్నారు. ఎసిఎ తరపున నితీష్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. రూ.25 లక్షల నగదు ప్రోత్సాహాన్ని నితీష్ కుమార్ ఇండియాకు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా

(మిగతా 2లో)

సంజా ఉత్సవ్‌కు ఆదరణ

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సంజా ఉత్సవ ఎస్ హెచ్ జి మేళలో ప్రజలు చురుగ్గా పాల్గొంటున్నారని పిఒయుసిడి వెంకటనారాయణ అన్నారు. శనివారం ఉదయం సంజా ఉత్సవ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి ఆదరణ అనుకున్న దాని కంటే ఎక్కువ వస్తుందని స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన వందకు పైగా స్టాల్స్ ప్రదర్శన మరియు అమ్మకాలు గణనీయంగా జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు అన్ని వయసుల వారికి ఆకర్షించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని తెలిపారు.

సిద్ధార్థ తెలుగుశాఖ అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల తెలుగుశాఖ, నెల్లూరుకు చెందిన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం శనివారం ఉదయం అంగీకార ఒప్పందం (ఎం.ఓ.యు)పై సంతకాలు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. మూడేళ్లపాటు తెలుగు భాషాసాహిత్యాలకి సంబంధించి ఉమ్మడిగా పలు కార్యక్రమాలు చేపడతామని కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్.శివకుమార్, సహాయక ఆచార్యులు డాక్టర్ పి.నీరజ, జి.శేషారత్నం, డాక్టర్ సజీ పాల్గొన్నారు.

30న యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రచార జాతా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కాకినాడలో జనవరి 5, 6, 7, 8 తేదీల్లో జరిగే యుటిఎఫ్ 17వ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30న ప్రచార జాతా నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస్ రావు, సుందరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ జరిగే ఈజాతా విజయవాడ నుంచి ప్రారంభమై ఇబ్రహీంపట్నం మీదుగా మైలవరం, ఏ .కొండూరు తిరువూరు విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల మీదుగా తిరిగి విజయవాడ చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కె యస్.లక్ష్మణ రావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యస్ పి మనోహర్ కుమార్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ హను మంతరావు పాల్గొంటారని తెలిపారు. ఇబ్రహీంపట్నం, మైలవరం, తిరువూరు, విస్సన్నపేటల్లో సీనియర్ నాయకులు చేత యుటిఎఫ్ పతాకాల ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.

టిటిడి నిత్యాన్నదానానికి కూరగాయలు వితరణ

ప్రజాశక్తి - విజయవాడ : తిరుమల తిరుపతి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ప్రముఖ పారిశ్రామికవేత్త కొలుసు కృష్ణకాంత్ యాదవ్ కూరగాయలు వితరణగా పంపారు. కస్తూరిబాయిపేట పుష్ప హోటల్ సమీపం నుంచి శనివారం తిరుమలకు బయలుదేరిన పది టన్నుల కూరగాయల వాహనానికి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోగినేని సుజాత, అనుమోలు శ్రీనివాస్, ముష్వా కోటేశ్వరరావు, బొప్పన చంద్రశేఖర్, పువ్వాడ మాలకొండయ్య, బద్దిరెడ్డి కిరణ్ కుమార్, ఎ.జగన్మోహన్ రెడ్డి, కడియాల విజయ్ కుమార్, ఐలాపురం అరుణ్, అన్నే శ్రీనాథ్, గంతకోరు ద్వారకానాథ్, కొణిదిన శ్రీకాంత్, కాసరనేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమగ్ర వివరాలను అందించాలి

ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఎస్సీ ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై ఖచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఉమ్మడి కృష్ణ జిల్లా అధికారులను కోరారు. ఏకసభ్య కమిషన్ ఉమ్మడి కృష్ణజిల్లా పర్యటనలో భాగంగా కృష్ణజిల్లా మచిలీపట్నంలో జిల్లా పరిషత్ సమావేశ హాలులో ఉమ్మడి జిల్లాలో భాగమైన కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉమ్మడి కృష్ణజిల్లాకు సంబంధించి 2011 జనాభా గణన ఆధారంగా ఎస్సీ ప్రజల గణాంకాలను ఏక సభ్య కమీషన్ చైర్మన్ కు వివరించారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం ఉమ్మడి కృష్ణ జిల్లాలో మొత్తం జనాభా 45.17 లక్షల మంది ఉండగా, ఎస్సి జనాభాలో 51 ఉప కులాలు, వీరిలో ప్రధానంగా మాదిగ జనాభా 4,44,734 మంది, మాల జనాభా 3,89,665 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. జిల్లా పరిషత్ సీఈవో, డిపీవో, డిఆర్డిఎ, మున్సిపాలిటీ, ఆర్టీసి తదితర శాఖలలో ఉప కులాల వారి డేటా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆర్ గంగాధర్ రావు, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కె కన్నమ నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు షేక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం జెడ్పి కన్వెన్షన్ హాలులో ఏకసభ్య కమీషన్ చైర్మన్ వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు.

వినతిపత్రం అందిస్తున్న ఉప్పులేటి దేవిప్రసాద్

ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ వినతిపత్రం

ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు శనివారం అఖిల భారత మాల సంఘాల జెఏసి చైర్మన్, రిటైర్డ్ ఐఆర్ఎస్ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఎస్‌సి వర్గీకరణ సరికాదని ఆయన పేర్కొన్నారు.

మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకాంక్షించారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎంపి శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయి బాబా, ముమ్మానేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టెక్ మహేంద్ర ప్రతినిధి లింగరాజు, స్పాన్ స్పేస్ టెక్నాలజీ ప్రతినిధి లక్ష్మీ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ బిల్లుల చెల్లింపు వాయిదా

మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ : స్వచ్ఛ సర్వేక్షణ్-2020 జనవరి 4 నుంచి 31 వరకు (28 రోజులు) కాంట్రాక్ట్ పద్ధతిపై కార్మికులను సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన రూ. 16.80 లక్షల బకాయిని అంశాన్ని వాయిదా వేస్తూ స్టాండింగ్ కమిటీ తీర్మానించింది. ఇదే విషయానికి సంబంధించిన అజెండాలోని 2,3 అంశాలు వాయిదాకు దారితీశాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. 28 అంశాలకు గాను ఆరు అంశాలు వాయిదా పడ్డాయి. ఒక అంశానికి సంబంధించి రికార్డు చేయగా, మిగిలిన వాటిని ఆమోదించ చేశారు. ప్రధానంగా 2020 జనవరి 4 నుంచి 31 వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంట్రాక్ట్ పద్ధతిపై కార్మికులను సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన డబ్బుకు సంబంధించి సమావేశం వాయిదా వేస్తూ తీర్మానించారు. స్వచ్ఛత సర్వేక్షణ్ -2020 కార్యక్రమంలో భాగంగా వివిధ డివిజన్లలో శానిటేషన్ పని నిర్వహణ కోసం కాంట్రాక్ట్ పద్ధతిపై రోజుకు 150 మంది చొప్పున 28 రోజుల పాటు కార్మికులను పనిలోకి ఏర్పాటు చేసినందుకు జనరల్ ఫండ్ నుంచి సదరు కాంట్రాక్టర్ రమాదేవికి చెల్లించాల్సిన రూ.16.80 లక్షలు, ఇదే సబ్జెక్టుకు సంబంధించి అజెండాలో మూడవ అంశం కింద పెట్టిన జి. ఉమకు చెల్లించాల్సిన రూ.16.80 లక్షల డబ్బును వాయిదా వేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. సమావేశంలో ఈ రెండు అంశాలపై కొంత చర్చకు దారితీసినట్లు తెలిసింది. గతంలో చెల్లించాల్సిన డబ్బుకు సంబంధించిన అంశాన్ని ప్రస్తుతం స్టాండింగ్ కమిటీకి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటనే దిశగా కూడా అధికారుల్లో, సభ్యుల్లో చర్చ జరిగినట్లు తెలిసింది. వీటిల్లో ఏదో మతలబు ఉందని, విమర్శలు ఎదురవుతాయోమోననే ఆలోచనతో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన డబ్బుల అంశాలను వాయిదా వేయక తప్పలేదు. అయోధ్యనగర్‌లోని కర్మల భవనాన్ని మూడు సంవత్సరాల లీజుకు బహిరంగ వేలంలో అత్యధికంగా ఆఫర్ చేసిన చదరబోయిన రఘుకు కేటాయిస్తూ ఆమోదించింది. జిఎస్‌టితో కలుపుకొని ఏడాదికి రూ.5.79 లక్షల చెల్లించడానికి టెండర్ దాఖలు చేసిన రఘుకు కేటాయిస్తూ ఎస్టేట్ విభాగం అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. కృష్ణలంక బాలాజీ నగర్ కర్మల భవనాన్ని మూడు సంవత్సరాల లీజుకు ఏడాదికి జిఎస్‌టితో కలిపి రూ. 3.74 లక్షలకు జి శ్రీనివాసరావుకు లీజుకిచ్చే అంశాన్ని స్టాండింగ్ కమిటీ వాయిదా వేసింది. అలాగే కృష్ణలంక అమెరికన్ హాస్పిటల్‌దగ్గరలోని కర్మభవన్ మూడు సంవత్సరాల లీజుకివ్వడానికి ఏడాదికి జిఎస్‌టితోకలుపుకొని రూ. 7.13 లక్షలకు జి శ్రీనివాసరావుకు లీజుకిచ్చే అంశం వాయిదాకు దారితీసింది.

IN THE COURT OF THE IInd ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

I.P. NO. 115/2013

Between:
Mallela Omkar ... Petitioner
AND
Ch. Sai Ram & Others .... Respondents

Respondent No. 75
Gangireddy Chinna Rami Reddy, S/o. Akhi Reddy, R/o. D.No. 201/6A, Harannadhapuram, Krishna Lanka, Vijayawada.

పై నెంబర్లలో పై అడ్రస్సు గల 75వ రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం ది.06-01-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున పై నెంబరులోని 75వ రెస్పాండెంట్ ది.06-01-2025న ఉదయం గం.10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, లేదా మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడును. యిందుమూలముగా తెలియజేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 06-01-2025

Mathi Syam, Advocate
30-9-7, AB Homes, FF2, Namburi vari Street, Durga Agraharam, Vijayawada-2. Cell: 9297051666

ప్లాట్లు అమ్మకానికి కలవు

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మంగళగిరి అమరావతి పక్కన ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ప్లాట్లు 1124, 1127, 393, 597 197 చదరపు గజాలు. 120 అడుగుల రోడ్డు ముఖంగా, IT SEZకి చాలా సమీపంలో ఉంది. **రాజా 9959850405**

పాస్‌పోర్టు పోయినది

నేను రాజేష పసుమర్తి, తండ్రి : వెంకటేశ్వరరావు, నివాసం: కరివేపాకుతోట, కానూరు, విజయవాడ. 28-11-2024 తేదీన బెంజి సర్కిల్ నుండి కానూరుకు ఆటోలో వెళ్తుండగా నా పాస్‌పోర్టు మిస్సయింది. నేను ఇంటికి వెళ్ళి చూసుకొనగా నా పాస్‌పోర్టు పోయిందని గమనించాను. పాస్‌పోర్టు నెం.**V7823166**. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ నెం.కు తెలియజేయగలరు. నెం : **9347023759**

వేలం ప్రకటన

గన్నవరం మండల పరిషత్ డెవలప్మెంట్ (MDPO) కార్యాలయ ఆవరణలో పాత ఇనుము (ఓల్డ్ ఐరన్), మరియు పాత సిమెంట్ రేకులు వేలం వేయబడును. Date..31-12-2024. మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాట జరుగును. ఆసక్తి కలిగిన వ్యక్తులు బుద్ధవరం రోడ్డులోని ఎంపీడీవో ఆఫీసుకు వచ్చి పాటలో పాల్గొనాలి. ఇతర వివరాల కోసం ఎంపీడీవో గన్నవరం వారిని సంప్రదించగలరు.

ఐటమ్స్...
1.పాత ఇనప గేట్లు,
2.పాత ఐరన్ పైపులు,
3. పాత సిమెంట్ రేకులు,

ఇట్లు
ఎంపీడీవో, గన్నవరం,
సెల్ నెం. **9100084640**

మొదటిపేజీ తరువాయి

సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలి

చేశారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఈ ప్రభుత్వం సమ్మె కాలం నాటి ఒప్పందాలను తుంగలో తొక్కి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని దుయ్యబట్టారు. ఇప్పటికయినా కూటమి ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమ్మెకాలం ఒప్పందాలను అమలుచేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పిఆర్‌సి కమిటీ వేసేంత వరకు ఐఆర్ ప్రకటించాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ నెంబర్ 36 ప్రకారం రూ. 15 వేల నుంచి 21 వేలు చేయాలని కోరారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శీలందాసు, టి తిరుపతమ్మ, వి సాంబులు తదితరులు పాల్గొన్నారు.

నితీష్ కుమార్ రెడ్డికి రూ.25 లక్షల నగదు

అందిస్తామన్నారు.

జనవరిలో రెండు క్రికెట్ అకాడమీలు ప్రారంభం

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న మూడు క్రికెట్ అకాడమీల్లో అనంతపురం, విజయనగరంలోని రెండు అకాడమీలను జనవరిలో ప్రారంభించనున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసే అకాడమీ వచ్చే వేసవిలో ప్రారంభించనటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ అకాడమీల్లో క్రికెట్ క్రీడాకారులకు ఉచిత శిక్షణ, పౌష్టికాహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. మీడియా సమావేశంలో ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కారుశీల నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు కె.బలరామ్, రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సెక్రటరీ మోపర్తి శేషరావు పాల్గొన్నారు.

ఏపి ఐఎంఎకు జాతీయ పురస్కారాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హైదరాబాదులో శుక్రవారం ప్రారంభమైన ఐఎంఏ 99వ జాతీయ మహాసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సభ్యులు పలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. నంద్యాలకు చెందిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవి కృష్ణకు సామాజిక సేవలకు డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారం, నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదనరావుకు ఐఎంఏ జాతీయ జీవితకాల సాఫల్య పురస్కారం, ఐఎంఏకు జాతీయ స్థాయిలో చేసిన సేవలకు తిరుపతికి చెందిన మాజీ జాతీయ సి.జి.పి.డీన్ డాక్టర్ రాయపు రమేష్ డాక్టర్ ఏ.కే.ఎన్. సిన్హా పురస్కారం అందుకున్నారు.

అత్యాచారం కేసు నిందితులను శిక్షించాలని నిరసన

ఉయ్యూరులో మానవహారం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలో బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో శనివారం రామానాయుడు సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో శుక్రవారం సాయంత్రం బాలికను అత్యచారం చేసిన నిందించడం కఠినంగా శిక్షించాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నం కేంద్రంలో జరిగిన ఘటనపై జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర ఎందుకు స్పందించలేదో, ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదో, ఆ కుటుంబానికి భరోసా ఎందుకు కల్పించలేదో చెప్పాలన్నారు. తమది మంచి ప్రభుత్వం ,పేదల ప్రభుత్వం, మహిళలకు రక్షణ కల్పిస్తామని పదే పదే చెబుతున్న ఈ ప్రభుత్వం మంత్రి ఇలాకాలో జరిగిన ఘటనపై ప్రభుత్వం ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. ఐద్వా నగర కార్యదర్శి కే.సుజాత మాట్లాడుతూ చిన్నారి అత్యాచార నింది తులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విద్యార్థి చదువుకి ప్రభుత్వం సహాయం చేయాలని బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈ.ప్రేమ్ కుమార్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు చాందిని, పి.లక్ష్మి, సిహెచ్.విజయలక్ష్మి బి.భవాని మర్రపు.పద్మావతి సిహెచ్.బుల్లెమ్మ ప్రజాసంఘ నాయకులుమార్రపు. పాలి నాయుడు బురా. సుబ్రహ్మణ్యం ,పామర్తి.నాగయ్య ,సి హెచ్ జయరావు, ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : మచిలీపట్నంలో బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఉయ్యూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మానవహారం నిర్వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒక మంత్రి ఇలాకాలో బాలికపై అత్యాచారం జరిగితే ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం శోచనీయమని ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణి అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పూజిత మౌని తోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న అంగన్‌వాడీలు

ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రతిఒక్కరూ ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి అందరి అభిమానాలను పొందాలని అంగన్వాడీ సూపర్వైజర్ విశ్రాంతమ్మ అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరం అంగన్వాడి నెంబర్ 10లో ముందుగా న్యూ ఇయర్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపురం సెక్టార్ పరిధిలోని రామానగరం, పుచ్చగడ్డ,సాలిపేట,లక్ష్మీపురం చింతల మాడ, నూకల వారి పాలెం, మంగళాపురం, మాజేరు, వక్కల గడ్డ, పాగోలు అంగన్వాడీ కేంద్రాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఏర్పాటు చేసిన కేకును ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ కట్ చేసి అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు ముందుగా తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంతమ్మ మాట్లాడుతూ 2024లో విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను రాబోయే 2025 లో కూడా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. : జడ్జి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీహరి అన్నారు. శనివారం మండల అభివద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన జాతీయ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ అభివద్ధికి కుటుంబ నిర్మాణానికి మహిళల పాత్ర ముఖ్యమని అన్నారు. గహహింస, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలపై ఆయన మహిళలకు వివరించి, మహిళలు నిర్వహించవలసిన కార్యక్రమాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన మహిళలకు అవగాహన కల్పించారు. కోర్టులు, చట్టాలు, పోలీస్ స్టేషన్ల పనితీరు సమాజం పట్ల ప్రజల బాధ్యతను ఆయన వివరించారు. మహిళలకు అన్యాయం జరిగితే టోల్ ఫ్రీ

నెంబర్ 15100కు ఫోన్ చేసి అన్యాయాన్ని తెలియజేయాలని మహిళలకు తెలిపారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఎంపీడీవో రవికాంత్, ఎస్సై అర్జున్ రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాగిత గోపీచంద్, జనరల్ సెక్రటరీ శ్రీకష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామపంచాయతీ కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. శనివారం గండిగుంట గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు వర్రె సుందర రావు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ సంబంధిత గ్రామ సర్పంచి ద్వారా మృతి చెందిన కుటుంబానికి5 వేల రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తం ఇప్పించామని బి రాజేష్ తెలిపారు. పంచాయతీ

సుందర రావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కార్మికులు లక్ష్మీ రంగమ్మ తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

కిశోర వికాసంపై శిక్షణ

గుడ్లవల్లేరు మండలంలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : 11 నుండి 18 సంవత్సరాల బాల,బాలికలు విద్యా, సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని ఎంపీడీవో టి. విజయసారధి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్లో కిశోర వికాసంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని గుడివాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాల బాలికలు విద్య, సంపూర్ణ ఆరోగ్యం, లింగ వివక్షత, బాల్య వివాహాలను అరికట్టడం, మానవ అక్రమ రవాణా, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఎ విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడం, స్త్రీ సాధికారికత గురించి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరికి తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకరాజు, ఎంఈఓ జి గోపాల రావు, ఎపిఎం సిహెచ్. మహంకాళ రావు, సూపర్వైజర్ వాణి, ఎ.తేజస్విని, సిహెచ్ శోభ రాణి, వీఆర్వోలు, సచివాలయ, అంగన్వాడి వర్కర్లు, వెలుగు మిత్రాలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు** : కిషోర బాలికలకు వారి ఎదుగుదల సమయంలో కావలసిన సరిఅయిన సూచనలు అదికారులు అందించాలని ఎంపిపి వడ్లమూడి సరోజిని అన్నారు. శనివారం ఐసిడిఎస్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండల కేంద్రము లో స్త్రీ శక్తి భవనంలో కిషోర వికాసం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరోజిని మాట్లాడుతూ లింగ వివక్షను తొలగించడం ద్వారా మానవ అక్రమ రవాణా అరికట్టడం ద్వారా కషోర బాలికల సంరక్షణ సాధ్యం అవుతుందని, ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఎంపీడిఓ ఇ సత్యకుమార్, ఐసిడిఎస్ గన్నవరం సిడిపిఓ పి వెంకటలక్ష్మి, ఉంగుటూరు పిహెచ్ సి వైద్యులు భవానీ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : బాల్య రహిత భారతదేశం ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత,నాగమల్లేశ్వరి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు కోకిల రాణి, పార్వతి తదితర కార్యకర్తలతో ఈ కార్యక్రమం నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు.**ప్రజాశక్తి-పమిడిముక్కల** : బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు నివారించాలని పమిడిముక్కల గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత అన్నారు. శనివారం పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలు చదువు విషయంలోనూ పాటలు పాటలు జ్ఞాన విషయాలలోనూ మెరుగ్గా ఉండాలన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ ఉషా, అంగన్వాడి టీచర్ విజయ కుమారి, విజయనిర్మల పాల్గొన్నారు

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : ఓ కారు ఆవును ఢీకొని అదుపుతప్పి ఎదురుగా ఆగి ఉన్న రెండు స్కూటీలను ఢీకొనడంతో వాటిపై ఉన్న ఇద్దరిలో ఒకరు మృతి చెందిన సంఘటన పెనమలూరు మండలం తాడిగడప సెంటర్‌కు సమీపంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ కారు వేగంగా తాడిగడప సెంటర్ నుండి 100 అడుగుల రోడ్డులో వస్తూ అనుమోలు గార్డెన్స్ దగ్గరికి వచ్చే సరికి ఆవుని గుద్దుకొని అదుపుతప్పి అతివేగంగా ఎదురుగా ఆగి ఉన్న రెండు స్కూటీలను ఢీకొని పక్కనే ఉన్న మురికి కాలువలో బోల్తా పడింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు, రెండు స్కూటీలపై ఉన్న ఇద్దరు వ్యక్తులకి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పక్కనే ఉన్నకామినేని హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ స్కూటీ మీద ఉన్న వ్యక్తి రషీద్ షంషుద్దీన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కారు ఢీకొన్న ఆవు కూడా అక్కడకక్కడే చనిపోయింది. పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోదాంలో బియ్యం మాయంపై విచారించాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తిలి-కలక్టరేట్ (కృష్ణా) : దొంగతనం చేసి అడ్డంగా దొరికిపోయిన పేర్ని నాని అండ్ కో ఇంకా బుకాయింపు ధోరణిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రావుకి ,బందరు తాలూకా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. గోదాములో బియ్యం మాయం ఘటనలో అధికారుల ప్రమేయంపై కూడా విచారణ జరిపించినపుడే అసలు వాస్తవాలు బయటపడతా యన్నారు. ఈ మేరకు కేసులో విచారణ జాప్యాన్ని నిరసిస్తూ ఆందోళనకు పిలుపునిచ్చారు. గత నెల 26న అవకతవకలు జరిగినట్లు గుర్తిస్తే ఈ నెల 10న ఎస్పీకి ఫిర్యాదు చేయడం, తొలుత 3708 బస్తాలు మాయమైనట్లు తేల్చడం, తర్వాత 7577 బస్తాలు మాయమయ్యాయని చెప్పడ వెనుక ఉద్దేశ్యపూర్వక కుట్ర కనిపిస్తోందన్నారు. నివేదికల్లో ఎందుకు ఇన్నిసార్లు లెక్కలు మారుతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో టీడీపీ నేతలు గొర్రెపాటి గోపీచంద్, టిడిపి టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియాస్ భాష, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ కుంచే నాని ఉన్నారు.

ఎంపిడిఒపై దాడి హేయం

ప్రజాశక్తి-మోపిదేవి : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్‌బాబుపై రాజకీయ నాయకులు దాడికి తెగబడటం హేయమైన చర్యని మోపిదేవి మండల పరిషత్ కార్యాల సిబ్బంది తీవ్రంగా ఖండించారు. ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి నేతత్వంలో సిబ్బంది నల్లని రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. కార్యాలయం వెలుపలకు వచ్చి ప్రభుత్వ అధికారులు సిబ్బందిపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : కొక్కిరిగడ్డ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొక్కిరిగడ్డ ఏసుపాథం జ్ఞాపకార్థం కామయ్యతోపు గ్రామంలో వద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాయర్ జాన్‌బాబు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పౌండేషన్. వ్యవస్థాపకులు లాయర్ శ్యాంబాబు, లాయర్ స్టాలిన్ లతోపాటు గ్రామ పెద్దలు కొండ్రు కోటేశ్వరరావు నూతలపాటి శివ, మంచాల చిట్టిబాబు, పులివర్తి.రమేష్ పాల్గొన్నారు.

జూపూడి మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూపూడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గౌరినేని వెంకటేశ్వరరావు(86) ఆయన గృహంలో శనివారం మృతి చెందారు. కొంతకాలం నుండి ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. కాంగ్రెస్ నాయకునిగా మండలంలో కీలక పాత్ర పోషించారు. 1970 నుంచి 1981 వరకు గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికై సేవలందించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన కుమారుడు గౌరీ నేని గాంధీ గ్రామ టిడిపి నాయకులుగా కీలకంగా వ్యవహరిస్తున్నారు. కూటమి, కాంగ్రెస్, వామపక్ష పార్టీ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఉచిత గ్యాస్ అమలు చేయాలి

ప్రజాశక్తి - భవానీపురం : మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉచిత గ్యాస్ పథకం అమలు చేయాలని, సంక్షేమ పథకాల్లో కోతలు ఆపాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సర్కిల్-1 గౌరవ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో విఎంసి కార్మికులతో కలిసి శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల భారాలు రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు వద్దని, ఆదానితో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగం ప్రైవేట్ పరం ఆపాలని, వరదల్లో పనిచేసిన కార్మికులకు ఒక నెల బోనస్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సర్కిల్ వన్ గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ బోయ సత్యబాబు, కెవిపిఎస్ నాయకులు కే. సుదర్శన్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శనివారం ఎంఎల్ఎ సుజనా చౌదరి శంకుస్థాపన చేశారు. 48వ డివిజన్ ఆళ్ల నాగయ్య వీధిలో రూ 31 లక్షల 95 వేలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. 49వ డివిజన్ పరిధిలో వీరయ్య వీధి కొండ ప్రాంతంలో రూ.37 లక్షల 57 వేలతో రిటైనింగ్ వాల్ పనులు, నన్నే సాహెబ్ వీధిలో రూ.19.95 వేలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా మాట్లాడుతూ అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి నారాయణ పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు.

సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి

ప్రజాశక్తి - తిరువూరు : మున్సిపల్ కార్మికులకు గత సంవత్సర కాలంలో జరిగిన సమ్మె ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించ కుండా మీనమేషాలు లెక్కిస్తుం దన్నారు. కనీసం పెరుగు తున్న జనాభా ప్రకారం కూడా కార్మికులను నియమిం చటం లేదన్నా రు. పిఆర్‌సి కమిటీ వేయక పోవటం, కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇవ్వకోవటం దుర్మార్గమన్నారు. తిరువూరు పట్టణంలో గత ఏడు సంవత్సరాల నుండి నగర పంచాయతీ పాలకవర్గం పని చేయించు కుంటున్న ఆదనపు కార్మికులను తక్షణమే ఆప్కాస్‌లోకి తీసుకొని గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యం బట్టి వేతనాలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిరువూరు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నాగరాజు, మోదుగు సురేష్, నాయకులు ఎం.నాగరాజు, కృష్ణవేణి, సామ్రాజ్యం, వెంకట్రావమ్మ, గుమ్మడి న రసింహారావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

గంజాయి... మద్యం మత్తులో అఘాయిత్యాలెన్నో...

గంజాయి మత్తులో చోటు చేసుకుంటున్న ఘర్షణల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా... విచ్చలవిడిగా మద్యం పీకల్లోతు తాగుతూ మందుబాబులు అల్లర్లు, అఘాయిత్యాలకు పాల్పడుతున్నా కూటమి ప్రభుత్వంలో ఎటువంటి చలనం ఉండటం లేదనే విమర్శలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. సింగ్‌నగర్ ఏరియాలో కొద్ది రోజుల క్రితం గంజాయిగాళ్ల వీరంగం, కొట్లాట మధ్యలో ఒక నిండు ప్రాణం పోయింది. అయినా ఆ ప్రాంతంలో గంజాయి సప్లై నేటికీ ఆగలేదు. గంజాయిగాళ్లు రెచ్చిపోతున్నారని, సింగ్‌నగర్ ఏరియాలో వారి ఆగడాలను నియంత్రించడానికి డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తమ వంతుగా సహకరిస్తామని ఇటీవల కొద్ది రోజుల క్రితం డ్రోన్స్ ప్రదర్శన సందర్భంగా హాజరయిన సిటీలోని ఎమ్మెల్యేలు, ఎంపి సాక్షిగా నగర పోలీసు కమిషనర్‌ను సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కోరడం గమనార్హం. రూ.99లకే నాణ్యమైన మద్యం అమ్ముతున్నట్లు ప్రభుత్వం అదో పెద్ద ఘన కార్యంగా చెప్పుకుంటుంటే... మరొక వైపున ఇల్లు.. వళ్లు గుల్ల చేసుకొని పేద, నిరుపేద కుటుంబాలు చితికిపోతున్నా... ప్రభుత్వానికి ఇదేమి పట్టడం లేదు. ఏదో ఒక ప్రాంతంలో ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు రాజకీయ వత్తిళ్లు, మామూళ్ల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఏమైనా సరే... డబ్బే పరమావధిగా భావించిన

7 వీక్షణం

ప్రభుత్వం... నిబంధనలకు నీళ్ళొదిలి ఇష్టారాజ్యంగా మద్యం షాపులకు లైసెన్స్‌లు మంజూరు చేయడంతో నివాస ప్రాంతాలు, గుడి, బడి ప్రాంతాల్లోనే మద్యం షాపులు నిర్వహిస్తున్నారు. మద్యం షాపులు పెట్టొద్దని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు, ఇతర పలు రాజకీయపక్షాల నుంచి ఆందోళనలు, నిరసనలు, వత్తిడులు వస్తున్నా...ఎక్సైజ్ అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, అంగబలంతో మద్యం షాపులను ఎక్కడబడితే అక్కడ పెట్టేస్తున్నారు. షాపుల లైసెన్స్ ఫీజులు దగ్గర నుంచి ప్రభుత్వంలోని రాజకీయ ప్రజాప్రతినిధులకు, ఇతర రాజకీయ పెద్దలకు, అధికారులకు భారీ మొత్తంలో మామూళ్లు ముట్టచెప్పాల్సి వస్తుండటం, కోట్లాది రూపాయలు పెట్టుబడులతో షాపులు చేజిక్కించుకున్న వారు తమ ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు, మార్కెట్‌లో నిలబడేందుకు ఇష్టారాజ్యంగా మద్యం షాపులకు అనుసందానంగా బడ్డీ కొట్లల్లో...చిన్ని చిన్న షాపుల్లో బెల్టు షాపులు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నాయి.

వన్‌టౌన్‌లోని మెయిన్ రోడ్డు, చేపలమార్కెట్, శ్రీనివాసమహాల్, వాగుసెంటర్, సింగ్‌నగర్‌లోని వాంబేకాలనీ, ఆర్‌ఆర్‌పేట, కండ్రిక, రాజీవ్‌నగర్, ప్రశాంతినగర్, తూర్పు సిటీ పరిధిలోని క్రీస్తురాజపురం, కృష్ణలంక జామతోట హైస్కూల్ ఏరియా, పద్మావతిఘాట్, ఫీడర్ రోడ్డు, సత్యంహోటల్ సెంటర్ తదితర ఏరియాల్లో మద్యం ఏరులై పారుతుంది. ప్రభుత్వం, ఎక్సైజ్, సివిల్ పోలీసులు, ఇతర శాఖల అధికారులు చేష్టలుడికి చూస్తున్నారు. ఇప్పటికయినా పకడ్బందీగా చర్యలు తీసుకోనట్లయితే జరగాల్సిన నష్టం జరుగుతుందనే భయాందోళనలు నగర ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.

- విహెచ్‌ఆర్...

నూతన విద్యా విధానాన్నిరద్దు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల నుంచి బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ మీదుగా ఎస్ఆర్ఆర్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఎస్ఆర్ఆర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని కార్పొరేటు ప్రైవేటు పరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. నూతన విద్యా విధానం 2020 వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ఈ విద్య విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళ చేస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు పట్టనటు వివరించడం తగ్గదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్తు పోరాటాలకు విద్యార్థి లోకం కదిలి వస్తారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న 5 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్య శాఖ మంత్రి లోకేష్ గుడ్ న్యూస్ పేరుతో ట్వీట్లు పెట్టడం తప్ప ఈ విద్యా సంవత్సరం ఒక్క రూపాయి కూడా ఫీజు రీయింబర్స్ ఇవ్వలేదని విమర్శించారు. తల్లికి వందనం ఈ సంవత్సరం నుంచి అమలు చేయాలన్నారు. జీవో 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు హామీ ఇచ్చిన ఫీజు రీయింబర్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ కు నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేసి పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ఈ భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జాహిద, ప్రణీత, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, మాధవ్, విజయవాడ నగర నాయకులు ఓజేశ్వేన్, వాసు, ఇనోష్, హాసిని, షణ్ముఖ, ప్రసాద్, భార్గవ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ప్రవీణ్ వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

నేడు జీ తెలుగు ఛానల్‌లో 'ఘనమైన వీడ్కోలు'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 29న జీ తెలుగు ఛానల్‌లో ఘనమైన వీడ్కోలు పేరుతో ప్రత్యేక కార్యక్రమం ప్రసారమవుతుందని ఛానల్ ప్రతినిధి జె.పవన్ కుమార్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు.

బాలికలకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - తిరువూరు : ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం తిరువూరు సర్వోదయ పాఠశాలలో బాలికలకు క్రీడా పోటీలు జరిగాయి జూనియర్, సీనియర్లకు కబడ్డీ, ఖోఖో ఆటల పోటీలు నిర్వహించి గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడియాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఐడియాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇటుక బట్టీల నిర్వాహకులకు నోటీసులు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పాతనాగులూరులో ఇళ్ల పక్కన ఉన్న ఇటుక బట్టీల తయారీదారులకు హైకోర్టు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆర్డర్ ప్రకారం నోటీసులు అందజేశారు. ఈ నోటీసులు తహశీల్దార్ జారీ చేయగా ఆయా గ్రామాల విఆర్ఒలు బట్టీల యజమానులకు శనివారం అందించారు.

ట్రాఫిక్ సిఐ సిసిఎస్‌కు బదిలీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహి స్తున్న కె.సతీష్ బదిలీ అయ్యారు. ఆయనను విజయవాడ సిసిఎస్‌కు బదిలీ చేస్తూ విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన నందిగామ రూరల్, పట్టణ సిఐగా కూడా విధులు నిర్వహించారు.

దిమ్మె నిర్మించొద్దని ఆందోళన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో ఎన్‌టిటిపిఎస్ అధికారులు రోడ్డు మధ్యలో దిమ్మె నిర్మిస్తుండటంతో స్థానికులు ఆందోళనకు దిగారు. రైతు బజారు వెనుక, ఆర్‌సిఎం స్కూల్ రోడ్డు మధ్యలో ఎన్‌టిటిపిఎస్ కాలనీల నుంచి వచ్చే మురుగు కాల్వ మ్యాన్ హోల్‌పై మూడు అడుగుల ఎత్తులో కాంక్రీట్ పోసి రాకపోకలను నిర్బంధించేలా దిమ్మె నిర్మాణం చేపట్టడంతో, స్థానికులు అడ్డం తిరిగి ఆందోళన చేపట్టారు. దీంతో కాంక్రీట్ తొలగిస్తామని చెప్పి కొద్దిగా తొలగించి, మిగిలినది వదిలి వెళ్లిపోయారు.

కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - నందిగామ : ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని నందిగామ పట్టణ సిఐ వై.వి.ఎల్.నాయుడు అన్నారు. శనివారం నందిగామలో ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పురుషుల కబడ్డీ పోటీలను సిఐ వైవిఎల్ నాయుడు అతిథిగా హాజరై ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించడంతో పాటు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని టీం స్పిరిట్‌ని అందిపుచ్చుకోవాలని అన్నారు. మరో అతిథిగా హాజరైన అక్షర కళాశాల అధినేత గడపూడి శ్రీరామ్, ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల బాలికలకు కబాడీ పోటీలు, డాన్స్ పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. అక్షర కళాశాల అధినేత గడుపుడి శ్రీరామ్, ప్రతిభ విద్యాసంస్థల యాజమాన్యం మహమ్మద్ మస్తాన్, మహమ్మద్ ఖాసిం రామిరెడ్డిపల్లి యూనియన్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ రఫీ, కత్తు రోజు శ్రీనివాసచారి, ఆవుల నరేష్, నల్లాని రమేష్, పిఈటిలు జక్కులూరి రవి, కంపా శ్రీనివాసరావు, నారాయణ ఈ టెక్నో స్కూల్ పి ఈ టి గోపి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న సిఐ నాయుడు

ఆశా వర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సపోర్టెడ్ బై లీవ్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండపల్లి ఇబ్రహీంపట్నం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా వర్కర్లకు అంగన్వాడీ కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు మానసిక ఆరోగ్యము గురించి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు, ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కలిగించి మానసిక రుగ్మతల లక్షణాలు ఉండే వారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చి వైద్య మందేలా చూడాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కొండపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు, వాసవ్య మహిళా మండలి కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ సిబ్బంది పాల్గొన్నారు.

13 నుంచి జోసఫ్ తంబి మహోత్సవాలు

మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉంగుటూరు : జనవరి 13,14,15 తేదీలలో జరిగే బ్రదర్ జోసఫ్ తంబి 80వ వర్ధంతి మహోత్సవాలను జయప్రదం చేయడానికి అందరూ సహకరించాలని తంబి పుణ్యక్షేత్రం డైరెక్టర్ రెవ.ఫా!! పాలడుగు జోసఫ్ కోరారు. శనివారం మండలంలోని పెద్ద ఆవుటపల్లి లో గల బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రం ప్రాంగణంలో గల కళా వేధిక నందు సంఘ పెద్ద తంబి అధ్యక్షతన జరిగిన ఉత్సవ నిర్వహణ ప్రారంభ సమావేశంలో ఫాదర్ జోసఫ్ మాట్లాడుతూ జోసఫ్ తంబి వర్ధంతి మూడు రోజులు తిరునాళ్ళుగా మహోత్సవములను నిర్వహిస్తు న్నామని, ఈ ఉత్సవాల నిర్వహణ సమయంలో భక్తులకు ఏ విధమైన అసౌఖర్యం కలగకుండా అధికారుల సహాయ సహకారాలు అందించాలని కోరారు. తహాశీల్దార్ జె విలమలాకురి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విదాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపిడిఓ ఇ సత్యకుమార్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్యం, మంచి నీటి సమస్య తలెత్తకుండా చర్య లు తీసుకుంటామని అన్నారు. హనుమాన్ జంక్షన్ సిఐ కెవివిఎన్ సత్యన్నారాయణ మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మహోత్సవాల ప్రచార పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు ఎస్ ఐ చావా సురేష్, ఇఓపిఆర్డీ,ఫైర్ సిబ్బంది, మత గురువులు, విద్యుత్ శాఖ, ఆర్టీసి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీనివాసరావుకు ఉద్యోగుల సన్మానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : తూర్పు కష్ణా జిల్లా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఆకూరి శ్రీనివాసరావును మచిలీపట్నం తాసిల్దార్ వారి కార్యాలయంలో శనివారం పలు ఉద్యోగ సం ఘాల నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కష్ణాజిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేట్ ప్రెసిడెంట్ పేపేటి సత్య ,కష్ణాజిల్లా ఏపీ సిపిఎస్ ఉద్యోగుల సంఘ వైస్ ప్రెసిడెంట్ తుమ్మూరు శేఖర్, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ సహాయకులు అయ్యప్ప , నార్త్ విఆర్ఓస్ ప్రెసిడెంట్ ఎం రాజమోహన్, సౌత్ విఆర్ఓ ప్రెసిడెంట్ కె ఎస్ వి నాగబాబు ,సౌత్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి శ్యామ్ పాల్గొన్నారు.

రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో శేరీదగ్గుమిల్లి గ్రామాభివృద్ధిలో భాగంగా ఫిల్టర్ బెడ్లు, బీటి రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ జన్ను లక్ష్మీ రాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు ఫిల్టర్ బెడ్లు 6 లక్షలజడ్పీ నిధులతో అలాగే రూ 40 లక్షల జడ్పీ నిధులతో శేరీ దగ్గు మిల్లు నుంచి ముదినేపల్లి-గుడ్లవల్లేరు వెళ్లే రహదారి వరకు బీటీ రోడ్డు రెండు కిలోమీటర్ల నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కార్యదర్శి కరీముల్లా, జన్ను శివకుమార్, వెంకటేశ్వరరావు , అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన దృశ్యం

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండలం లోని10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను శనివారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్), గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రాయించి యుటిఎఫ్ చే ప్రచురించిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్స్‌ను మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 450 మంది పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు సుమారు 35 వేల రూపాయలు వెచ్చించి దాతలు గుడ్లవల్లేరు, ఎస్ ఇ ఆర్ ఎం హై స్కూల్ బ్యాచ్ 1991-92 లో చదివిన పి. నాగ మురళి, పి హరి శ్రీనివాస్, కె సత్యనా రాయణ, పి. ఆంజనేయులు, కె రవీంద్ర, రామకష్ణ, వి. నాంచారయ్య, బి శ్యాం ప్రసాద్, యు శ్రీలక్ష్మి, జె.మాధవరావు తదితరుల సహాయంతో మండల విద్యాశాఖ అధికారులు జి.జగన్మోహన్ రావు.జి గోపాలరావు లు అందజేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎల్. నరేంద్ర, ఏవి. వరలక్ష్మి, మండల అధ్యక్షుడు ఆరోగ్యం, యుటిఎఫ్ నాయకులు. పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ డెమొక్రటిక్ అసోసియేషన్ గుడివాడ డివిజన్ ఆధ్వర్యంలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలను స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ 2వ రోజు క్రికెట్, కబడ్డి, తదితర పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ పోటీలలో గుడివాడ డివిజన్‌లోని ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి లింగమనేని జగదీష్, కోశాధికారి లంకపల్లి శ్రీనివాస్, కష్ణాజిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కమిటి సభ్యులు నిమ్మగడ్డ శివశంకర్, కొమ్మినేని సాంబశివరావు, బొప్పన విజయ భాస్కర్, రెడ్డి, రఫ్జీ, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

డిఎంహెచ్‌ఒకు పూలబోకే అందిస్తున్న ఉద్యోగులు

డిఎంహెచ్‌ఒను కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్ శర్మిష్టను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి రాము ఆధ్వర్యంలో సంఘ నాయకులు సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డిఎంహెచ్‌ఒను కలసిన వారిలో మహిళా సభ్యురాలు డాక్టర్ అమూల్య, జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్, కోశాధికారి బి సురేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రామారావు, కోటేశ్వరరావు జి శ్రీనివాసరావు సలీం , ఎం బాలాజీ,సిహెచ్ సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు, బి సూరిబాబు, ఎస్ ఏ ఎస్ హుస్సేన్, తాలూకా ప్రెసిడెంట్ పివి పరమేశ్వర రావు, మురళి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

సంకల్పం ఉంటే అభివృద్ధి సాధ్యమే

రాజీవ్ కాలనీలో ఏర్పాటు చేసిన కల్వర్టు

- బుద్ధవరం పంచాయతీయే నిదర్శనం
- కమ్యూనిస్టుల ఏలుబడిలో అభివృద్ధిలో పరుగు
- గ్రామాభివృద్ధికి సర్పంచ్ బడుగు బాలమ్మ కృషి

సుదీర్ఘకాలం పాటు కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న బుద్ధవరం గ్రామపంచాయతీ అభివృద్ధికి చిరునామాగా మారింది. ఎటువంటి అసమానతలు లేకుండా ప్రజలకు అబివృద్ధి ఫలాలను చేరువ చేయడం ఇక్కడి కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా పేదలు ఉంటున్న ఏరియాలో అభివృద్ధి చేయడంతో పాటు వారికి సంక్షేమ ఫలాలను అందచే యడానికి ప్రజాప్రతినిధులు నిరంతరం పాటుపడుతున్నారు. గత 50 ఏళ్లలో ఒక్కసారి మినహా మిగిలిన కాలమంతా కమ్యూనిస్టుల ఏలుబడిలోని బుద్దవరం పంచాయతీ కొనసాగింది. ప్రస్తుతం సర్పంచిగా ఉన్న బడుగు బాలమ్మ నాటి కమ్యూనిస్టుల వరవడిని ఉనికి పుచ్చుకొని అభివద్ధి బాటలో పంచాయితీని పరుగు పెట్టిస్తున్నారు.

ప్రజాశక్తి-గన్నవరం

ఎన్నికల వరకే రాజకీయాలు అని, తర్వాత అభివృద్ధిని అందరికీ చేరువ చేయడమే ఆశయంగా చేసుకొని ముందుకు సర్పంచ్ బాలమ్మ నడుస్తున్నారు. ఎన్నో బహత్తర కార్యక్రమాలను పూర్తి చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. పాలకవర్గ సభ్యులను సమన్వయం చేసుకొని అటు ప్రభుత్వం, మండల పరిషత్, పంచాయితీ నిధులతోపాటు దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని కోట్లాది రూపాయలతో పంచాయతీలో విభిన్న అభివద్ధి పనులు చేయడం జరిగిందని ఆమె స్పష్టం చేస్తున్నారు. నియోజకవర్గస్థాయి, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారాన్ని ఆమె అందిపుచ్చుకుంటున్నారు. పనిచేయాలనే సంకల్పం ఉంటే ఎంతటి క్లిష్టమైన పనైనా ఇష్టంగా చేసి ప్రజలకు మేలు చేయవచ్చని పనులు చేయడం ద్వారా ఆమె నిరూపిస్తున్నారు. ఎంతో కాలంగా రాజీవ్ కాలనీలో వాగుపై వంతెన నిర్మాణం చేయాలనే ప్రజల కోరికను తీర్చడానికి ఈమె చేసిన కషి నిదర్శనం. మండల పరిషత్ నుంచి తొమ్మిదిన్నర లక్షలు మంజూరు చేయించి దీని నిర్మాణం పూర్తి చేశారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా రాజకీయాలకు అతీతంగా అంగీకరిస్తున్నారు.

బుద్ధవరం పంచాయతీలో దావాజీగూడెం, రాజీవ్ కాలనీ, విద్యానగర్, దాసుడు పాకలు, బూతు మిల్లుపాడులో పేదలు ఉంటున్న ఏరియాలో శివార్లుగా ఉన్నాయి. ఈ పంచాయతీలో 13 వేల జనాభా ఉంటుంది. ఆధునిక భవన సముదాయాలతో పాటు రేకుల షెడ్లు, పూరీలు ఇక్కడ కనిపిస్తాయి. పంచాయతీ ఆదాయం తక్కువగా ఉన్నా.. ప్రభుత్వం నుంచి దాతల నుంచి విశేషంగా నిధులు సమీకరించి పంచాయతీని పూర్తిస్థాయిలో అభివద్ధి చేయడానికి పాలకవర్గం నిరంతరం పాటుపడుతుంది. అభివద్ధి పనులు పరిశీలిస్తే.... దావాజీ గూడెం దళితవాడలో రూ.22 లక్షలతో రెండు సిమెంట్ రోడ్లు, రమణమ్మ చెరువులో రూ. 12లక్షలతో సిమెంట్ రోడ్డు, రాజీవ్ కాలనీలో 8 లక్షలతో జీఎస్పీ రోడ్డు, బుద్ధవరం వాగు రోడ్డు 10 లక్షలతో సిమెంట్ రోడ్డు గా అభివద్ధి చేశారు. పామర్తినగర్‌లో సపోటా తోట రోడ్డును 14లక్షలతో సిమెంట్ రోడ్డుగా ఏర్పాటు చేశారు. వార్డు మెంబర్ ఇంటి ఏరియాలో ఎనిమిది లక్షలతో సిమెంట్ రోడ్డు, బుద్ధవరంలో వాగు బజార్ 10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారు. విద్యానగర్లో 10 లక్షలతో సిమెంట్ రోడ్డు, రాజీవ్ కాలనీ లో వాగుపై తొమ్మిది లక్షలతో కల్వర్టు ఏర్పాటు, మల్లికార్జున స్కూల్ నుంచి రాజీవ్ కాలనీ వరకు 24 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం, చింతపల్లి లక్ష్మారాయుడు ఇంటి రోడ్డు, ఎన్ టి టి ఎఫ్ రోడ్డు, ముక్కామల జానకి రామారావు రోడ్డు, మరీదు మోర్ల సురేష్ ఇంటి రోడ్డులను 4 లక్షలతో గ్రావెల్ రోడ్లుగా అభివృద్ధి చేశారు. జిల్లా పరిషత్ నిధులు ఐదు లక్షలతో బోర్ వెల్ నిర్మాణం చేశారు. బుద్ధవరం స్మశాన వాటిక దాతల సహకారం రూ.8 లక్షలతో పూర్తిస్థాయిలో అభివద్ధి చేశారు. గూడవల్లి హరినాథ్ ప్రసాద్, వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి మేనల్లుళ్ల ముక్కామల రమేష్ బాబు, ముక్కామల జానకి రామారావు నిధులను సమకూర్చారు. చింతపల్లి లక్ష్మారాయుడు, కాశి అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చింతపల్లి నాగభూషణం, పాపారావు లు ఇచ్చిన రూ. 20 లక్షల రూపాయలతోనూ, 20 లక్షలు మొత్తం 40 లక్షల రూపాయలతో కళ్యాణమంటపం ఏర్పాటు చేశారు. దీని బాధ్యతను గ్రామ పెద్దలు పరివేక్షించారు. అదేవిధంగా గ్రామంలో రూ. 22 లక్షలతో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేశారు. మూడేళ్లలో జరిగిన ప్రగతి ఇది అని సర్పంచ్ బడుగు బాలమ్మ చెప్పారు.

నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు

గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాలి

బడుగు బాలమ్మ, సర్పంచ్

గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది. పంచాయితీని అభివద్ధి చేయడం ద్వారా ప్రజలకు మేలు చేయాలి. అందుకోసమే పాలకవర్గం, అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో లక్షల రూపాయలు నిధులు సమీకరించుకొని అభివద్ధి పనులు పూర్తి చేస్తున్నాం. పంచాయతీ అభివద్ధిలో దాతల సహకారం కూడా మెండుగా ఉంటుంది. నాటి మేటి కమ్యూనిస్టుల స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాం.

మాట్లాడుతున్న నితిన్

కిశోర వికాసంపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ అన్నారు. మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శనివారం కిశోర వికాసం మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ పోలీస్, సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుండే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటివి తెలపాలన్నారు. ఎటువంటి బాల్ వివాహం జరిగిన 1098 లేదా 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి, న్యాయవాది శోభ తోరనే, ఏసీడీపీఓ నాగమణి, ఏపిఎం వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు, ఆయుష్ వైద్యులు డాక్టర్ వాణి, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయ గ్రామ పోలీసులు, సచివాలయ కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వ విద్యార్థులు

ప్రజాశక్తి - వీరులపాడు : రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఏకత్వ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యవతి శనివారం తెలిపారు. వీరు జిల్లా స్థాయి పోటీలు ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. వీరు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని లక్ష్య అంతర్జాతీయ పాఠశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కృష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఏకత్వ పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ అమరనేని మనోజ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఘనంగా రాష్ట్రస్థాయి క్రీడాకారులను అభినందించారు. వ్యాయామ విద్య విభాగాధిపతి గోగులమూడి విజయ్ కుమార్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

విద్యాకోర్సులపై అవగాహనకు పర్యటన

ప్రజాశక్తి - మైలవరం : ఒకేషనల్ విద్యను నేర్చుకునే విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని డాక్టర్ ఎల్.హెచ్.ఆర్ ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కె.కనకదుర్గ అన్నారు. ఒకేషనల్ విద్యా కోర్సులపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు శనివారం మైలవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ల్యాబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయటం వల్ల మంచి నడవడికను అలవాటు చేసుకోవచ్చన్నారు. ఒకేషనల్ ట్రైనర్స్ ఎం.చెన్నారావు, సిహెచ్ ఆషా, 9,10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగనోట్లు మారుస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : దొంగ నోట్లను మారుస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. కృష్ణలంక సిఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం దొంగనోట్లను మారుస్తున్న పల్నాడు జిల్లాకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.30 వేల విలువ చేసే దొంగ నోట్లను స్వాధీనం చేసుకొని, నిందితులను కోర్టుకు హాజరు పరిచారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వల్లపు గోపాలరావు, ఇదే గ్రామానికి చెందిన బండారు రవికుమార్, పిడుగురాళ్లమండలం కోనంకి గ్రామానికి చెందిన తురక బాజీలను అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు స్టేషన్ ఎస్ఐ సతీష్, వారి సిబ్బందితో స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఇన్‌గేట్ సమీపంలో వారిని అదుపులోకి తీసుకొన్నారు. గోపాలరావు ఆటో డ్రైవర్ కాగా, రవికుమార్ పండ్ల వ్యాపారి, బాజీ పాతచీరల వ్యాపారం చేస్తున్నాడు. అనంతరం వారిని కోర్టుకు హాజరుపరిచినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరువూరు : జనవరి 3,4,5 తేదీల్లో తిరువూరులో జరగనున్న సిపిఎం జిల్లా మహాసభల ఏర్పాట్లు విస్తృతంగా జరుగుతున్నాయి. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాసభలను విజయవంతం జాతీయ రహదారి బైపాస్ రోడ్డు, వినాయక దేవాలయం సెంటర్ నుండి మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఎర్రజెండాల తోరణాలతో కళకళలాడుతుంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కోట కళ్యాణ్ పర్యవేక్షణలో ఈ పనులు నిర్వహిస్తున్నారు. బైపాస్ రోడ్ జంక్షన్ రింగ్ పార్టీ తోరణాలతో ఆకర్షణీయంగా నిలిచింది. కమ్యూనిస్టు ఉద్యమానికి ఎర్రగడ్డగా ఉన్న తిరువూరులో సిపిఎం మహాసభ జరగటం పార్టీ నాయకుల్లో ఉత్సాహం నిండుకుంది. 1964లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభ తిరువూరులో జరిగిన తర్వాత నేటి వరకు ఏ కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలు జరగలేదని తొలిసారిగా సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని నాగేంద్రప్రసాద్ తెలిపారు. తిరువూరులోనే కాకుండా వివిధ ప్రాంతాల్లోని కష్టజీవులు, మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులు తదితరులు చేయూతనిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సోమేశ్వరరావు, పార్టీ తిరువూరు పట్టణ కమిటీ సభ్యులు పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, ఎస్.కె.నాగుల్ మీర, ఆకుల రవి, సిహెచ్.సత్యనారాయణ ఎం.చింతయ్య, కార్యకర్తలు ఎస్‌కె జాన్‌మియా, తుపాకుల కృష్ణ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక, మద్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని 15 చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి, ఆ చెక్ పోస్టుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి తద్వారా అక్రమంగా ఆంధ్రా నుండి తెలంగాణకు ఇసుక రవాణాకు గట్టి చర్యలు తీసుకున్నట్లు నందిగామ ఎసిపి ఎబిజి తిలక్ కలిపారు. పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాయంలో శనివారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రతి సంవత్సరం ఆఖరిలో సర్కిల్ పరిధిలోని ఇంకా చేయాల్సిన, పరిష్కారం కాకుండా మిగిలినవి చూడడం, కొత్త సంవత్సరంలో చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, పెనుగంచిప్రోలు, వత్సవాయి, చిల్లకల్లు, జగ్గయ్యపేట సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య ఘర్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : రూఫ్‌టాప్‌పై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునేందుకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక తెలిపారు. పేరకలపాడులో శనివారం సర్పంచ్ సాత్విక, ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సౌర శక్తి నుండి విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి ఒక కోటి ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇది మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యుత్ ఖర్చును తగ్గించడంతోపాటు శక్తి అవసరాలలో వారిని స్వయం సమృద్ధిగా చేస్తుందన్నారు. రూఫ్‌టాప్‌పై సోలార్ ప్యానెల్స్‌ను అమర్చడం వల్ల ఆయా ఆయా కుటుంబాలు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా పొందగలుగుతారన్నారు.

టి10 క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని తాతకుంట్లలో సంక్రాంతి సంబరాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో టి -10 క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నెక్కళపు శ్రీనివాసరావు (డాబా శ్రీను) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగ వాతావరణంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడంపై అభినందించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. మొత్తం 24 టీములు పోటీల్లో తలబడుతున్నాయని మొదటి బహుమతి 40116, రెండో బహుమతి రూ.20,116 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. వీటితోపాటు ట్రోఫీల బహూకరణ ఉంటుందని తెలిపారు. పోటీల్లో ఎటువంటి ఘర్షణలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కమిటీ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు రాయల సుబ్బారావు, గంటా రాజేష్, శివ, కిరణ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని విజ్ఞాన్ విద్యా సంస్థల్లో స్పోర్ట్స్ మీట్ 2024-25ను శనివారం పాఠశాల డైరెక్టర్ తన్నీరు సుధారాణి లోగోను ఆవిష్కరించి క్రీడాజ్యోతి వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడా జ్యోతిని పట్టణ ప్రధాన వీధుల గుండా తిప్పి క్రీడా ప్రాంగణానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఎన్‌సిసి, క్రీడలు వంటి రంగాలను చదువుతో పాటు అదనపు అర్హతగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఈ అవకాశాలను కల్పించటంలో మన విజ్ఞాన్ విద్యా సంస్థ ఎపుడూ ముందుంటుందని అన్నారు. గెలిచిన వారు గర్వించకుండా, ఓడినవారు కృంగిపోకుండా అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆటల్లో కబడ్డీ, ఖో ఖో, వాలీ బాల్, క్రికెట్, టెన్నికాయిట్, రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్, స్కిప్పింగ్ మొదలగు సుమారు 10 రకాల ఆటలను బాలబాలికలకు విడివిడిగా రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమూద్ బాష, ఎన్‌సిసి ఆఫీసర్ పి.శ్రీనివాస రెడ్డి, పిఇటి ప్రశాంత్, ఉపాధ్యాయులు పద్మజన్, నజీర్, సీతారామయ్య, రాము, దాసు, విజయ్, రమేష్, లాలి, శివకన్య, కృష్ణవేణి, భవాని, వినయవాణి, నాగమణి, ఖాదర్ బి, గీత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాల నిరోధానికే డ్రోన్లు : సిఐ

ప్రజాశక్తి - మైలవరం : అసాంఘిక కార్యక్రమాల నిరోధానికే డ్రోన్లు నిర్వహిస్తున్నట్లు మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయవాడ కమిషనర్ రాజశేఖర్ బాబు మైలవరం డివిజన్ ఎసిపి ప్రసాదరావు ఆధ్వర్యంలో క్లౌడ్ పెట్రోలింగ్ వ్యవస్థను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లౌడ్ పెట్రోలింగ్ వ్యవస్థ ద్వారా విజువల్స్ తీసి ఆకతాయి పనులు చేసే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. కిలోమీటర్ పరిధి వరకు డ్రోన్లు పనిచేస్తాయన్నారు. పాఠశాలలు, కళాశాలలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో మహిళలను, పిల్లలను, ఆడపిల్లలను ఇబ్బంది పెట్టే వారిని అత్యాధునిక డ్రోన్ల సహాయంతో గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, రహదారులపై మద్యం సేవించడం, పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పిఎస్ సబ్జెక్ట్ మెటీరియల్‌ను పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. శనివారం పెనుగంచి ప్రోలు మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు ఆర్థిక సహాయంతో చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా 84 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను అందించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, పాఠశాల పిఎస్ ఉపాధ్యాయులు జిల్లేపల్లి సుదానంద్ మాట్లాడారు.

అలరించిన క్యూరియస్ మైండ్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని క్యూరియస్ మైండ్స్ ప్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. మొగల్ రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక వేడుకలు అలరించాయి. స్కూల్ విద్యార్థులు సినీ, సాంస్కృతిక నృత్యాలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ యాస్మీన్ షరీఫ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

యూరేకా సైన్స్ ఎక్స్‌పోను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంచి, సైన్స్ పరిశోధనల పట్ల ఆసక్తి కలిగించేందుకు జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న యూరేకా సైన్స్ ఎక్స్ పోలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని జెవివి మండల ప్రధాన కార్య దర్శి డి.సుదర్శన్ కోరారు. గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జెవివి ఆధ్వర్యంలో యూరేకా సైన్స్ ఎక్స్ పోపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదివే 8,9,10వ తరగతి విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను చేసి, వీడియోల రూపంలో జనవరి 26 లోగా పంపాలని, పూర్తి వివరాలకు మండల బాధ్యులను సంప్రదించాలని తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సాయిరాం, జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్ పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి సాయం

ప్రజాశక్తి - తిరువూరు : ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఎంబిబిఎస్ విద్యార్థినికి ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు చేయూతనం దించారు. తిరువూరు రాజుపేట ప్రాంతానికి చెందిన కందుల పాండురంగారావు కుమార్తె భాగ్యశ్రీ ఎంబిబిఎస్ పూర్తి చేసి పీజీ చదువు కునేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో శనివారం క్యాంపు కార్యాలయం వద్ద భార్యతో కలిసి భాగ్యశ్రీకి రూ.లక్ష అందజేసి మరో రూ.లక్ష త్వరలోనే ఇస్తానన్నారు. టిడిపి పట్టణ కార్యదర్శి సింధు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పార్లమెంట్లో ఆయనని అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలని, అఖిలపక్ష పార్టీలు మంత్రి వ్యాఖ్యలను ఖండించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ పిలుపునిచ్చారు. భారత హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో అంబేద్కర్ ని అవమానిస్తూ మాట్లాడిన దానికి వ్యతిరేకంగా కె వి పి ఎస్ మచిలీపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇతర ప్రజా సంఘాలు, వివిధ అసోసియేషన్ సంఘ నాయకులు శనివారం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు మిరియాల ఆనంద్ ఎనర్జీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ భారత హెూం మంత్రి అమిత్ షా ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవమానించినట్లు కాదనీ, ఈ దేశ ప్రజల్ని భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగంలోని ప్రియాంబుల్‌ని అవమానించినట్లు భావిస్తున్నామన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. పోలినాయుడు మాట్లాడుతూ ప్రజలకు అమిత్ షా వెంటనే పార్లమెంట్లో దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణ పౌరుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కే శర్మ, బీసీ సంఘం నాయకులు సిహెచ్ కోటేశ్వరావు, ఎల్ఐసి ఏవోఐ డివిజన్ కార్యదర్శి ఉదయలక్ష్మి, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రెటరీ డి వాసు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మచిలీపట్నం నగర కార్యదర్శి కే సుజాత, సిఐటియు మచిలీపట్నం పట్టణ అధ్యక్షులు బూర. సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి పెటేటి. రాజు ఏజెంట్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి ఉదయలక్ష్మి, పూలే విజ్ఞాన కేంద్ర కన్వీనర్ పి నాగయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఇసుక మేటల తొలగింపును అడ్డుకోవడం తగదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి ఎస్సీ ఫీల్డ్ కోఆపరేటివ్ లేబర్ సొసైటీ భూములలో ఇటీవల వచ్చిన వరదకు ఇసుక,బుసక మేటలు వేశాయని వీటిని తొలగించాలని సభ్యులంతా ఏకమై అర్జీలు పెట్టుకుంటే కేవలం ఇద్దరు వ్యక్తులు ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నారని దేవరపల్లి ఎస్సి సొసైటీ సభ్యులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సొసైటీ సభ్యులు పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమ సొసైటీ భూములలో ఇసుక, బుసక మేట వేశాయని వీటిని తాము తొలగించుకోవడానికి స్తోమత లేదని అందువల్ల వెంకటస్వామి అనే వ్యక్తిని సంప్రదించి తమ మేటలు తొలగించాలని కోరామని వారు తెలిపారు.దానికి ఆయన సహకరిస్తానని చెప్పారని, కానీ ఇద్దరు వ్యక్తులు మాత్రం సొసైటీని నాశనం చేయడానికి పూనుకున్నారని, అందులో ఒక వ్యక్తికి సొసైటీలో సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం వారు అనుమతులు జారీ చేసి తమ సొసైటీ భూముల్లో ఉన్న ఇసుక మేటలు తొలగించడానికి సహకరించాలని కోరారు. సంఘ సభ్యులు దేవరపల్లి చంద్రశేఖర్,దేవరపల్లి కోటేశ్వరరావు, గుంటకాని లాజర్, జోనపూడి శ్రీను, దేవరపల్లి నాగరాజు, ముళ్ళపూడి చింతయ్య, దిరిశం స్వామి పాల్గొన్నారు.

స్వీట్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : ఏ వ్యాపారం అయినా ప్రజల మన్ననలను పొందితే వ్యాపారం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్‌లోని అలంకార్ కాంప్లెక్స్‌లో జాస్తి శ్రీహర్ష ఏర్పాటు చేసిన అమరావతి స్వీట్స్ షాపును అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు నెరుసు చింతయ్య, గోకరకొండ బలరామ్‌లతో కలసి మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు ధర్మపాల్, నానారావు, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, రాజేష్, శేఖర్ పాల్గొన్నారు.

పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలం లోని హనుమంతపురంలోని పంట పొలాలను వ్యవసాయ బందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా డిఆర్సి డిడి శ్రీనివాస్ మాట్లాడుతూ మేలు రకమైన విత్తనాలను మాత్రమే వాడాలన్నారు. డీలర్ల దగ్గర పురుగుమందులు, ఎరువులు కొన్నప్పుడు రసీదులు తీసుకోవాలన్నారు. పంటలను కాపాడుకోవడంలో రైతులు మెళకువలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, జ్యోతి రమణి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సముద్రపు నాచు పెంపకంతో సంపద సృష్టి

- మత్స్య శాఖ కమిషనర్ డోలా శంకర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సముద్రపు నాచు పెంపకంతో సంపద సృష్టించడానికి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని మత్స్య శాఖ కమిషనర్ డోలా శంకర్ పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం పల్లెపాలెం గ్రామ పరిధిలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన పంజరంలో సముద్రపు నాచు పెంపక ప్రదర్శన క్షేత్రంను శనివారం మధ్యాహ్నం మత్స్య శాఖ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాచు మొక్కలను పెంచడానికి ప్రత్యేకంగా వలలతో రూపొందించిన పంజరం (కేజ్ కల్చర్) ఏర్పాటుచేసి అందులో మొక్కలను పెంచడం జరుగుతుందన్నారు. తద్వారా చేపలు, పీతలు వంటి సముద్రపు జీవులు ఆ నాచు మొక్కలను తినకుండా ఉంటాయని, వాటి పెరుగుదల ఆశించిన రీతిలో బాగుంటుందన్నారు. పూర్తిస్థాయిలో పెరిగిన నాచు మొక్కలను ఎండబెట్టి ఔషధాలు, సౌందర్య సాధనాలు,

శీతల పానీయాలు వంటి తయారీతో పాటు మేతగా సైతం వీటిని ఉపయోగించడం జరుగుతుందని, దీనికి మార్కెట్లో భారీ మొత్తంలో డిమాండ్ ఉందన్నారు. దీనితో పాటు త్వరలో ముత్యాలు, ఆల్చిప్పల సాగును తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్శనలో రాష్ట్ర ఆక్వాకల్చర్ జాయింట్ డైరెక్టర్ లాల్ మహమ్మద్ బాషా, ఇన్చార్జి జిల్లా మత్స్యకాధికారి నాగబాబు, మత్స్య అభివద్ధి అధికారి సత్యనారాయణ, గ్రామ మత్స్య సహాయకులు పాల్గొన్నారు.

మానవతా సేవా సంస్థ విస్తృత సేవలు

జయమ్మకు కత్రిమ కాలు అందజేసి సభ్యులు

ప్రజాశక్తి-గన్నవరం : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ సమావేశం మడుపల్లి బాలకష్ణమూర్తి అధ్యక్షతన ఆర్యవైశ్య కళ్యాణమండపంలో శనివారం జరిగింది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ జడ్పిటిసి సభ్యురాలు మల్లంపల్లి జయమ్మకి రు.40 వేలు విలువచేసే కత్రిమ కాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలకష్ణమూర్తి మాట్లాడుతూ.. గన్నవరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శకులు విశ్రాంతి తీసుకొనుటకు 10 సిమెంట్ బల్లలు ఏర్పాటు చేస్తామన్నారు. కండరాల వ్యాధితో బాధపడుతున్న పాలపర్తి ప్రమోద్ కు రు.40,000లు విలువచేసే షిఫ్టింగ్వీల్ చైర్ అందజేసేందుకు నిర్ణయించామని చెప్పారు. జనవరి 20 25 నెలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహిస్తామన్నారు. మానవతా సంస్థను స్థాపించిన 10 నెలల వ్యవధిలో 82 మందికి ఫ్రీజర్ బాక్స్ లు, 66 మందికి శాంతిరథం సేవలు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మారుబోయిన కోటేశ్వరరావు మానవతా రాష్ట్ర కన్వీనర్ కార్యదర్శి మారు బోయిన కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ వీసం ప్రసాదరావు పాల్గొన్నారు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రంలో ప్రజానీకంపై పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం మండల పరిధిలోని చినముత్తేవి లో బొల్లా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోపిన 15 వేల 480 కోట్ల రూపాయలు భారాన్ని రద్దు చేయాలని, ఆ నష్టాన్ని ప్రభుత్వ భరించాలని, గతంలో ఆదానితో జగన్ చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని అన్ని గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేసి నిరసనలు చేపట్టాలని తీర్మానం చేశారు. అలాగే పార్లమెంట్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, అమిత్ షాను మంత్రివర్గ నుండి కేంద్రం తొలగించాలని

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మండల కమిటీ సభ్యులు

కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ, వామపక్షాల పిలుపుమేరకు ఈనెల 30న జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని మండల కమిటీ విజ్ఞప్తి చేసింది. సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, మాదాసు నాగులు పాల్గొన్నారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ భారాలను వ్యతిరేకించాలని శనివారం గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో సిపిఎం నాయకులు విస్తత ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, తాతబ్బాయి,సూరంపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామంలో సిపిఎం నాయకులు పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు వి శివశంకర్, నాయకులు ఈడ కోటేశ్వరరావు, వేణు, శ్రీను పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యుత్ సర్ ఛార్జీల పేరుతో ప్రజల పై భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆద్వర్యంలో జరిగే పోరాటాల్లో కలిసి రావాలని పార్టీ మండల నాయకులు చౌటపల్లి ప్రభాకరరావు అన్నారు. శనివారం మండలంలోని తేలప్రోలు గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. భీమవరపు సుబ్బారెడ్డి, చౌటపల్లి జోజి, జంపన జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి - గుడివాడ : విద్యుత్ ఛార్జీలు పెరగడం రీత్యా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గుడివాడ ఎన్టీఆర్ కాలనీ వార్డులో మహిళలు పెరిగిన ఛార్జీలకు నిరసనగా విద్యుత్ బిల్లులు తగలబెట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. పట్టణ కమిటీ సభ్యురాలు పి రజిని, సిపిఎం నాయకులు రేపాని కొండ,ఎల్ సురేంద్ర, ఏ విజయ్ కుమార్, యలమర్తి కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

రెండేళ్లలో బందరు- రేపల్లె రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనులు : ఎంపి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. పార్లమెంట్ నియోజకవరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. శనివారం మచిలీపట్నంలోని ఆర్ అండ్ బి గెస్టు హౌస్‌లో బాలశౌరి మీడియాతో మాట్లాడారు. బందరు-రేపల్లే- బాపట్ల మధ్య రైల్వే లైను సమగ్ర నివేదిక(డిపిఆర్) తయారీకి రూ. 3 కోట్లు కేంద్రం నుంచి మంజూరు చేయించినట్లు చెప్పారు. రెండేళ్లలోనే ఈ రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగపూర్, ముంబాయ్ తదితర నగరాల తరహాలో బందరు పోర్టు క్యాపిటల్ సిటీ పోర్టుగా ఉందని, ఇది ఏడాదిన్నరలో పూర్తవుతుందని చెప్పారు. అప్పుడు అభివృద్ధిలో ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. ఈ క్రమంలోనే రాజధాని ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఉన్న జాతీయ రహదారులు నాలుగు వరుసల నుంచి ఆరువరుసలకు విస్తరించనున్నట్లు తెలిపారు. పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా మచిలీపట్నంలో నాలుగు వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మచిలీపట్నం -అజ్మీర్ ట్రైన్ ఏర్పాటు గురించి రైల్వే జనరల్ మేనేజర్‌ను కోరామని అన్నారు. గుడివాడ-కంకిపాడు, పామర్రు-చల్లపల్లి మధ్య ఉన్న స్టేట్ హైవేలను జాతీయ రహదారులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

30న యుటిఎఫ్ ప్రచార యాత్ర రాక

ప్రజాశక్తి-గన్నవరం : యుటిఎఫ్ రాష్ట్ర మహా సభలు భావితరాలు కలకాలం గుర్తుంచుకునేలా నిర్వహించుకోవాలని అందుకు తగిన ప్రచారం నేపథ్యంలో ప్రచార యాత్ర కృష్ణాజిల్లాలో ఈనెల 30వ తేదీన జరుగుతుందని జిల్లా నాయకులు వరప్రసాద్ తెలిపారు. యాత్ర షెడ్యూల్ ఈ విధంగా ఉందని చెప్పారు. ఉదయం 9.30గంటలకు ఉయ్యూరు, 10.30 గంటలకు గన్నవరంలో పతాకావిష్కరణ ఉంటుందన్నారు. 11.30 గంటలకు బాపులపాడు, 12.30 గంటలకు గుడివాడ, 3.00 గంటలకు మచిలీపట్నం, 4.15 బంటుమిల్లి చేరుతుందన్నారు.

విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

జి.కొండూరులో గుడి, బడి తేడా లేకుండా మందుబాబులకు సకల సౌకర్యాలు

ప్రజాశక్తి - జి కొండూరు : మండలం ప్రధాన కేంద్రంలో మందుబాబులకు చికెన్ పకోడీ సెంటర్ల ముసుగులో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. రాష్ట్రం మొత్తం మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించేందుకు పర్మిట్ రూమ్స్ పర్మిషన్లు లేవు. కానీ జి.కొండూరులో నిర్వహిస్తున్న మద్యం దుకాణాలకు మాత్రం ప్రత్యేక అనుమతి ఉన్నట్లు ఏకంగా వైన్స్‌లోనే సిట్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. జి.కొండూరు మండలానికి మొత్తం నాలుగు మద్యం షాపులకు అనుమతి లభించగా ఇవన్నీ మండల కేంద్రంలోనే నడుస్తున్నాయి. వీటికి అనుసంధానంగా కొందరు వ్యాపారులు మద్యం బాబులు మందు సేవించడానికి వీలుగా మద్యం దుకాణాలకు సమీపంలో సకల సౌకర్యాలతో ఆవాసాలు కల్పిస్తున్నారు. సాయంత్రానికి జి.కొండూరు ప్రధాన కేంద్రం మందుబాబులతో కళకళలాడుతుంది. గ్రామ శివారులోని విజయవాడ రోడ్డులో రహదారి వెంట ఏర్పాటు చేసిన మద్యం దుకాణం ఎదురుగా కూల్ డ్రింక్స్ టిఫిన్ సెంటర్ల ముసుగులో సిట్టింగ్ కేంద్రాలు వెలిశాయి. మద్యం సేవించడానికి వీలుగా అక్కడ సౌకర్యాలు కల్పించారు. ఈ సిట్టింగ్ స్థలాలకు సమీపంలో ఒక చర్చ్, ఒక పాఠశాల ఓ ప్రైవేటు హాస్పిటల్ కూడా ఉంది. గుడిబడి తేడా లేకుండా మందుబాబులు విచ్చలవిడిగా ఇక్కడ మద్యం సేవిస్తూ చిందులేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటు కన్నెత్తి కూడా చూడడం లేదు. చికెన్ పకోడీ సెంటర్ల ముసుగులో బెల్టు దుకాణాలు కూడా జోరుగా నడుపుతున్నారు. ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వద్ద మందుబాబులు తమ వాహనాలను రోడ్డుపై పార్కు చేయటంతో అక్కడ ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడుతుంది. మద్యం సేవించిన మందుబాబులు మద్యం మత్తులో పక్కనే ఉన్న పులివాగు వంతెన పై నిలబడి మూత్రం పోస్తుండటంతో అటుగా వెళుతున్న మహిళలు ఇబ్బం ది పడుతున్నారు. బెల్టు షాపులు నడిపితే బెల్టు తీయవలసి వస్తుందని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినా జి.కొండూరు కేంద్రంలో చికెన్ పకోడీ ముసుగులో బెల్టు దందా సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఊరు శివారులో మద్యం దుకాణాలు ఉండేవని మద్యం సేవించే వాళ్ళు మండల కేంద్రంలో అసలు కనిపించేవారు కదాని కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ మందుబాబులకు సకల సౌకర్యాలు కల్పించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

బల్లలు ఏర్పాటు చేసిన దృశ్యం

ఘనంగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ప్రారంభం

మహాసభకు హాజరైన ప్రముఖులు

మార్పు పేరు గ్రంథం ఆవిష్కరణలో జస్టిస్ ఎన్.వి.రమణ, బుద్ధ ప్రసాద్, యార్లగడ్డ, సుజనాచౌదరి, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాతృ భాషను భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా.. ప్రపంచ ఆరో తెలుగు రచయితల మహాసభ శనివారం విజయవాడలోని కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైంది. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు వీరు తెలుగు తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు మహనీయుల ఫొటో ప్రదర్శనను అతిథులు తిలకించారు. రెండు రోజులపాటు జరిగే మహాసభ కోసం దేశవిదేశాల నుంచి 1500 మందికిపైగా కవులు, రచయితలు, భాషాభిమానులు తరలివచ్చారు. మహాసభలో 'దివ్య వేదవాణి' పుస్తకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహాసభ ప్రాంగణానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన 4,104 పేజీల ఈ పుస్తకాన్ని చూసేందుకు తెలుగు భాషాభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు.

తెలుగు భాష సంగీతంలా ఉంటుంది: జస్టిస్ ఎన్వీ రమణ

తెలుగుభాష పలుకుబడి వినసొంపైనదని, అది సంగీతంలా ఉంటుందని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. మహాసభను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదన్నారు. సామాన్యులు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు అన్నారు. భాష లేకపోతే ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు... భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనకు ఉందని అన్నారు. ప్రభుత్వ అవార్డులకన్నా సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అన్నారు. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివద్ధికి పాటుపడాలని, తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

దివ్య వేదవాణి పుస్తకాన్ని పరిశీలిస్తున్న జస్టిస్ ఎన్వి రమణ, మండలి బుద్ధ ప్రసాద్, తదితరులు

తెలుగు వికాసం కోసం కృషి : మండలి బుద్ధప్రసాద్

తెలుగు జాతి ప్రకాశం, వికాసం కోసం రచయితలు రాజకీయాలకతీతంగా పనిచేస్తున్నారని ప్రపంచ తెలుగు రచయితల మహాసభల గౌరవ అధ్యక్షుడు, ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలి : కొలకలూరి ఇనాక్

తెలుగు రచనలను విశ్వవ్యాప్తం చేయాలని ప్రముఖ రచయిత కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలుగు సాహిత్యం ప్రపంచవ్యాప్తంగా విస్తతం చేసేందుకు వర్ధమాన రచయితలు పాటుపడాలని పిలుపునిచ్చారు.

తెలుగు పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలపై ఉంది : కృష్ణగిరి ఎంపి గోపీనాథ్

తెలుగు భాషను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ అన్నారు. తాను తమిళనాడులో ఉంటున్నా తెలుగంటే తనమకు ప్రాణమన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న తెలుగు ప్రజలకు ఎపి, తెలంగాణ ప్రభుత్వాలు అండగా ఉండాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆంగ్ల భాషకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. పాఠశాలల్లో తెలుగు కనిపించడంలేదని, తెలుగును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు.

మాతభాష సంరక్షణకు కృషి చేయాలి : శైలజా కిరణ్

దేశంలో అత్యధిక ప్రజలు మాట్లాడే నాలుగో భాష తెలుగు అని మార్గదర్శి ఎమ్‌డి శైలజా కిరణ్ అన్నారు. ఆంగ్ల భాష మాట్లాడితేనే గొప్ప అనే అభిప్రాయం తప్పన్నారు. మాతభాష గొప్పతనాన్ని వివరించారు.

భాషకు ప్రాముఖ్యత పెరగాలి : గోరటి వెంకన్న

సాహిత్యానికి తమను తాము అంకితం చేసుకుంటే భాషకు ప్రాముఖ్యత పెరుగుతుందని ప్రముఖ ప్రజాకవి గోరటి వెంకన్న అన్నారు. మాతభాష పరిరక్షణకు మండలి బుద్ధ ప్రసాద్ కషి చేస్తున్నారన్నారు.

తెలుగనేది భాష కాదు.. మన ఉనికి, అస్తిత్వం

భాషను బతికించడంలో మీడియా పాత్ర కీలకమని ఈనాడు ఎపి సంపాదకులు ఎం.నాగేశ్వరరావు అన్నారు. చెరుకూరి రామోజీరావు సభావేదికపై ఏర్పాటు చేసిన 'పత్రికలు, ప్రచురణలు, ప్రసార రంగాల సదస్సు'కు ఎం.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

నూతన సంవత్సర వేడుకలకు

చెర్రీస్‌లో ప్రత్యేక స్వీట్లు, కేకులు

40 రకాలతో స్వీట్ తాలి - రెండేళ్లుగా టైమ్స్ బెస్ట్ స్వీట్ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి ఒక్కరూ కేక్ పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ఇప్పటికే నగరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు ఆయా సంస్థలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. నగరంలోని పలు మిఠాయి దుకాణాలు కూడా నగర వాసులకు చక్కటి రుచులు, వివిధ రకాలైన కేక్‌లను అందించేందుకు ఏర్పాట్లు చేశాయి. ప్రధానంగా చెరిరిస్ కేకుల పట్ల నగర వాసులు ఆసక్తి చూపుతారు. చక్కటి రుచితో పాటు, ఎన్నో వెరైటీ కేక్‌లను అందించేందుకు చెర్రీస్ సిద్ధంగా ఉంది. కేకులతో పాటు స్వీట్స్ కూడా అందుబాటులో ఉంచినట్లు కానూరు చెర్రీస్ మేనేజింగ్ పార్టనర్ తుమ్మల రజనీకాంత్ తెలిపారు. ఈ సారి నూతన వేడుకల కోసం ప్రత్యేక కేక్‌లను అందిస్తున్నామని, వినియోగదారులు కోరుకున్న విధంగా ఆర్డర్లపై అందించేందుకు కూడా తాము ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

స్వీట్ తాలీ

నగరంలో ఎక్కడా లేని విధంగా ఒక్క చెర్రీస్‌లోనే స్వీట్ తాలీ పేరుతో సుమారు 50 రకాల స్వీట్స్‌ను ఒకే పాక్ చేసి అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వినియోగదారులు అన్ని స్వీట్స్ రుచులను ఆస్వాదించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. శుభ కార్యాలకు, వివాహాలకు ఆర్డర్లపై అందించనున్నట్లు తెలిపారు.

రెండేళ్లుగా బెస్ట్ స్వీట్స్ అవార్డు

చెర్రీస్ స్వీట్స్‌కు నగరంలో మంచి గుర్తింపు ఉందని, ఎంతో మంది అభిమానం పొంది నట్లు తెలిపారు. ముఖ్యం గా పండు గలు, శుభకార్యాల సందర్భంగా ప్రతి ఒక్కరి ఇంట్లో చెర్రీస్ స్వీట్స్, కేక్‌లు ఉం టాయని తెలిపారు.

బెస్ట్ స్వీట్స్ అవార్డు అందుకుంటున్న దృశ్యం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.